ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 16.11.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు నుండి ఫిలిప్పీన్స్‌లో రెండు రోజుల పర్యటన చేపట్టనున్నారు.
2. వేల్స్ యువరాజు, యువరాణి మూడు రోజుల పర్యటన నిమిత్తం ఈరోజు భారతదేశానికి రానున్నారు.
3. కాంతి ప్రదాత సూర్య భగవానుడికి నివాళి అర్పించే ఛట్ పండుగ ఈ రోజు ముగుస్తుంది.
4. 2035 వరకు జరగనున్న ప్రధాన క్రికెట్ టోర్నమెంట్ల షెడ్యూల్‌కు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ICC) బోర్డు ఆమోదం తెలిపింది. 2029 ఛాంపియన్స్ ట్రోఫీ భారత్ లో జరుగుతుంది.

PM - PHILIPPINES VISIT

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేటి నుండి ఫిలిప్పీన్స్‌లో రెండు రోజుల పర్యటన చేపట్టనున్నారు. ఈ పర్యటనలో భాగంగా, 2026 సంవత్సరానికి ఆసియాన్ (ASEAN) అధ్యక్ష దేశమైన ఫిలిప్పీన్స్ రేపు ఆతిథ్యం ఇవ్వనున్న 23వ ఆసియాన్-భారత్ శిఖరాగ్ర సదస్సు 21వ తూర్పు ఆసియా శిఖరాగ్ర సదస్సు (EAS)లలో ప్రధానమంత్రి మోదీ పాల్గొంటారు. భారత్-ఆసియాన్ సంబంధాలు భారతదేశపు 'యాక్ట్ ఈస్ట్ పాలసీ'కి ఇండో-పసిఫిక్ ప్రాంతం పట్ల మన దృక్పథానికి ప్రధాన మూలస్తంభాలుగా ఉన్నాయి. భారత్ ఆసియాన్ దేశాలు 2026వ సంవత్సరాన్ని 'ఆసియాన్-భారత్ సముద్ర సహకార సంవత్సరం'గా జరుపుకుంటున్న తరుణంలో ఈ పర్యటన జరుగుతోంది; అలాగే 2027లో ఇరు పక్షాల మధ్య చర్చల

సంబంధాలకు 35 ఏళ్లు సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యానికి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా వేడుకలు నిర్వహించనున్నాయి. ఆసియాన్-భారత్ కార్యాచరణ ప్రణాళిక 2026-2030తో సహా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్య అమలులో సాధించిన పురోగతిని ఈ ఆసియాన్-భారత్ శిఖరాగ్ర సదస్సు సమీక్షిస్తుంది భవిష్యత్ సహకార దిశను నిర్దేశిస్తుంది. తూర్పు ఆసియా శిఖరాగ్ర సదస్సు ఆసియాన్ ఇతర భాగస్వామ్య దేశాలతో ప్రాంతీయ, అంతర్జాతీయ ప్రాముఖ్యత కలిగిన అంశాలపై అభిప్రాయాలను పంచుకోవడానికి ఒక వేదికను కల్పిస్తుంది.

NSD

PRINCE WALES-INDIA

వేల్స్ యువరాజు యువరాణి మూడు రోజుల పర్యటన నిమిత్తం ఈరోజు భారతదేశానికి రానున్నారు. ఈ సందర్భంగా ఆరవ ఇప్పటివరకు జరిగిన వాటిలో అతిపెద్దదైన 'ఎర్త్‌షాట్ ప్రైజ్ అవార్డుల' వేడుకకు ముంబై ఆతిథ్యం ఇవ్వనుంది. రాజదంపతులు తమ పర్యటనను న్యూఢిల్లీలో ముగించనున్నారు, అక్కడ వారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశం కానున్నారు. బ్రిటిష్ హైకమిషన్ వెల్లడించిన వివరాల ప్రకారం, ఆవిష్కరణలు, సుస్థిరత, యువ నాయకత్వంతో పాటు క్రికెట్, ఫ్యాషన్ సినిమాల ద్వారా బ్రిటన్, భారతదేశాల మధ్య ఉన్న చిరకాల సంబంధాలను చాటిచెప్పే పలు కార్యక్రమాలలో రాజదంపతులు పాల్గొంటారు. ఇతర ఏ దేశానికీ లేని విధంగా భారతదేశం అత్యధిక మంది ఎర్త్‌షాట్ ప్రైజ్ విజేతలను ఫైనలిస్టులను అందించింది. వేల్స్ యువరాజు యువరాణి భారతదేశంలో అధికారికంగా పర్యటించడం ఇది రెండవసారి. ఈ పర్యటనలో భాగంగా వారు దేశ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఆవిష్కరణలు, ఆశావాదం సృజనాత్మకత గురించి తెలుసుకోవడానికి ముంబైలోని ప్రజలతో మమేకమవుతారు.

NSD

ARMY CHIEF - CZECH VISIT

భారత సైనిక దళాల ప్రధానాధిపతి జనరల్ ధీరజ్ సేథ్ ఈరోజు నుండి చెక్ రిపబ్లిక్‌లో నాలుగు రోజుల అధికారిక పర్యటన చేపట్టనున్నారు. ఈ పర్యటనలో భాగంగా జనరల్ సేథ్ ప్రేగ్‌లోని జనరల్ స్టాఫ్ హెడ్‌క్వార్టర్స్ (GSHQ)లో చెక్ సాయుధ దళాల ఫస్ట్ డిప్యూటీ చీఫ్ ఆఫ్ ది జనరల్ స్టాఫ్ డిప్యూటీ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ లెఫ్టినెంట్ జనరల్ పీటర్ సెపెల్కా సహా సీనియర్ సైనిక నాయకులతో చర్చలు జరుపుతారు. GSHQ వద్ద జరిగే పుష్పగుచ్ఛం ఉంచే కార్యక్రమంలో ఆయన అమరవీరులైన సైనికులకు నివాళులర్పిస్తారు. అలాగే చెక్ రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన సీనియర్ అధికారులతో కూడా ఆయన సమావేశమవుతారు. సైనిక సహకారం, శిక్షణ, ఆధునీకరణ ఉద్భవిస్తున్న భద్రతా సవాళ్లతో సహా పరస్పర ఆసక్తి గల అంశాలపై ఈ సమావేశాలలో ప్రధానంగా దృష్టి సారించనున్నట్లు రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ పర్యటన ద్వారా చెక్ సాయుధ దళాల ప్రత్యేక శిక్షణ, కార్యాచరణ సామర్థ్యాలు భవిష్యత్ సన్నద్ధత గురించి ఆయన అవగాహన పొందుతారు.

NSD

KHELO INDIA-MANDAVIYA

కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ, తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈరోజు 8వ ఎడిషన్ 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్' లోగో మస్కట్‌ను ఆవిష్కరించారు. వచ్చే నెల 11 నుండి 22వ తేదీ వరకు తెలంగాణలోని ఆరు నగరాల్లో ఈ క్రీడలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డాక్టర్ మాండవీయ మాట్లాడుతూ, యువతను క్రీడలతో అనుసంధానించడానికి దేశ అభివృద్ధి దృక్పథంలో క్రీడలను అంతర్భాగంగా మార్చడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. క్రీడలలో యువత భాగస్వామ్యాన్ని మరింత పెంచేందుకు ఖేలో ఇండియా చొరవ కింద ఖేలో ఇండియా యూత్ గేమ్స్, ఖేలో ఇండియా బీచ్ గేమ్స్, వింటర్ గేమ్స్ ట్రైబల్ గేమ్స్ వంటి వివిధ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

S/B – MANSUKH MANDAVIYA

ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఖేలో ఇండియా యూత్ గేమ్స్ వంటి క్రీడలు యువతను మాదకద్రవ్యాలు ఇతర సామాజిక రుగ్మతలకు దూరంగా ఉండేలా ప్రోత్సహించడం ద్వారా, 'వికసిత్ భారత్ కోసం నషా ముక్త్ యువ' అనే ప్రధానమంత్రి ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లడానికి దోహదపడతాయని అన్నారు.

NSD

CHHAT PUJA

సూర్య భగవానుడి ఆరాధనకు అంకితమైన నాలుగు రోజుల పండుగ 'ఛఠ్ పూజ' ఈరోజు 'ఉషా అర్ఘ్య' ఆచారంతో ముగియనుంది. చివరి రోజైన నేడు భక్తులు వేకువజామునే జలాశయాల వద్దకు చేరుకుని ఉదయించే సూర్యునికి నీరు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. పూజా కార్యక్రమాలను పూర్తి చేసిన తర్వాత, వారు ప్రసాదం స్వీకరించి ఉపవాస దీక్షను విరమించడంతో ఈ పండుగ ముగుస్తుంది. మత విశ్వాసాల ప్రకారం, నిష్టతో, భక్తిశ్రద్ధలతో ఛఠ్ పూజను ఆచరించే భక్తులకు తమ పిల్లల దీర్ఘాయుష్షు, కుటుంబ సుఖసంతోషాలు మరియు శ్రేయస్సు కోసం ఛఠీ మైయా ఆశీస్సులు లభిస్తాయి. ఉదయం పూట జరిగే వేడుకలకు భక్తులు సులభంగా ప్రయాణించేందుకు వీలుగా, ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఈరోజు సాధారణ సమయం కంటే ముందుగానే మెట్రో సేవలను ప్రారంభించింది.

NSD

NATIONAL PRESS DAY

ఈరోజు జాతీయ పత్రికా దినోత్సవం (నేషనల్ ప్రెస్ డే). దేశ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో స్వేచ్ఛాయుత, బాధ్యతాయుతమైన నైతిక విలువలతో కూడిన పత్రికా రంగం పోషించే కీలక పాత్రను ఈ రోజు పునరుద్ఘాటిస్తుంది. 1966లో సరిగ్గా ఇదే రోజున 'ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా' (PCI) తన కార్యకలాపాలను ప్రారంభించిన సందర్భానికి గుర్తుగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఒక స్వతంత్ర సంస్థగా ఏర్పాటైన పీసీఐ (PCI) ప్రధాన పాత్ర,

బాహ్య ఒత్తిళ్లకు లోనుకాకుండా పత్రికా రంగం ఉన్నత జర్నలిజం ప్రమాణాలను పాటించేలా చూడటం. ఈ ఏడాది జాతీయ పత్రికా దినోత్సవ వేడుకల ఇతివృత్తం "జర్నలిజం: పాపులిస్ట్ ఆర్ రెస్పాన్సిబుల్" (ప్రజాకర్షకమా లేక బాధ్యతాయుతమా).దేశ ప్రజాస్వామ్యాన్ని తీర్చిదిద్దడంలో పత్రికా రంగం పోషిస్తున్న ముఖ్యమైన పాత్రకు జాతీయ పత్రికా దినోత్సవం ఒక గొప్ప జ్ఞాపికగా నిలుస్తుంది. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏర్పాటైనప్పటి నుండి పత్రికా స్వేచ్ఛను కాపాడటానికి, జర్నలిజం ప్రమాణాలను నిలబెట్టడానికి మీడియా ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తోంది.

NSD

IMD WEATHER

ఆగ్నేయ బంగాళాఖాతం దానిని ఆనుకుని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం దాదాపు ఉత్తర దిశగా కదిలిందని భారత వాతావరణ శాఖ (IMD) తెలిపింది. ఈ వాయుగుండం ఉత్తర-వాయువ్య దిశగా కదులుతూ, రేపటికి దక్షిణ బంగాళాఖాతం మధ్య ప్రాంతాలు దానిని ఆనుకుని ఉన్న పశ్చిమ-మధ్య బంగాళాఖాతంలో తుఫానుగా బలపడే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. మంగళవారం నాటికి ఇది పశ్చిమ-మధ్య బంగాళాఖాతంలో తీవ్ర తుఫానుగా మారే అవకాశం ఉంది. ఆ తర్వాత, ఈ వ్యవస్థ మరింత బలపడి తదుపరి రెండు రోజుల్లో వాయువ్య దిశగా ఆంధ్రప్రదేశ్ తీరం వైపు కదిలే అవకాశం ఉంది.

NSD

INDIA-SL MAITRI SETU YATRA

ఇరు పొరుగు దేశాల మధ్య స్నేహం సౌభ్రాతృత్వ సందేశాన్ని చాటుతూ 'మైత్రీ సేతు యాత్ర' పేరుతో నిర్వహిస్తున్న భారత్-శ్రీలంక ఎన్‌సీసీ (NCC) సైక్లింగ్ యాత్ర 2027 నిన్న కొలంబోలో ప్రారంభమైంది. కొలంబో నుండి న్యూఢిల్లీ వరకు సుమారు 3,500 కిలోమీటర్ల పాటు సాగే ఈ

యాత్రలో 14 మంది భారతీయ 10 మంది శ్రీలంక నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (NCC) సిబ్బందితో సహా మొత్తం 24 మంది సైక్లిస్టులు పాల్గొంటున్నారు. ఈ యాత్రలో భాగంగా శ్రీలంకలో అనురాధపుర జాఫ్నా వంటి చారిత్రక ప్రాంతాల మీదుగా సుమారు 500 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తారు. అనంతరం ఈ బృందం సముద్ర మార్గం ద్వారా భారతదేశానికి చేరుకుని, న్యూఢిల్లీ చేరుకోవడానికి 11 భారతీయ రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల గుండా 3,000 కిలోమీటర్ల సైక్లింగ్ యాత్రను కొనసాగిస్తుంది.

NSD

ICC-TOURNAMENT SCHEDULE

2035 వరకు జరగనున్న ప్రధాన పురుషుల క్రికెట్ టోర్నమెంట్ల షెడ్యూల్‌కు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ICC) బోర్డు ఆమోదం తెలిపింది; దీని ప్రకారం 2029 ఛాంపియన్స్ ట్రోఫీకి భారతదేశం ఆతిథ్యం ఇవ్వనుంది 2031 వన్డే ప్రపంచ కప్‌ను బంగ్లాదేశ్‌తో కలిసి సంయుక్తంగా నిర్వహించనుంది. 2029 ఛాంపియన్స్ ట్రోఫీ అక్టోబర్ 9 నుండి 28 వరకు భారతదేశంలో జరగనుండగా, భారత్ బంగ్లాదేశ్ సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్న 2031 వన్డే ప్రపంచ కప్ అక్టోబర్ 9 నుండి నవంబర్ 23 వరకు జరగనుంది.

NSD

PM - PHILIPPINES VISIT: Prime Minister Narendra Modi will undertake a two-day visit to Philippines beginning today. During the visit, Prime Minister Modi will participate in the 23rd ASEAN-India Summit and the 21st East Asia Summit (EAS), which is being hosted tomorrow by the Philippines as the ASEAN Chair for 2026. India-ASEAN relations are a central pillar of India's Act East Policy and our vision for the Indo-Pacific. The visit comes as India and ASEAN are celebrating 2026 as the ASEAN-India Year of Maritime Cooperation, and will commemorate 35 years of Dialogue Relations and five years of our Comprehensive Strategic Partnership in 2027. The ASEAN-India Summit will review progress in the implementation of the Comprehensive Strategic Partnership, including the ASEAN-India

Plan of Action 2026-2030, and chart the future direction of cooperation. The East Asia Summit will provide an opportunity to exchange views on matters of regional and global importance with ASEAN and other participating countries.

PRINCE WALES-INDIA : The Prince and Princess of Wales will arrive in India today on a three-day visit, with Mumbai set to host the sixth and largest-ever Earthshot Prize Awards. Their Royal Highnesses will conclude their visit in New Delhi, where they are scheduled to meet Prime Minister Narendra Modi. According to the British High Commission, the royal couple will participate in a series of engagements highlighting innovation, sustainability, youth leadership and the enduring ties between the UK and India through cricket, fashion and cinema. India has produced more Earthshot Prize winners and finalists than any other country. This will be the Prince and Princess' second official visit to India, during which they will engage with people in Mumbai to learn about the innovation, optimism and creativity shaping the country's future.

ARMY CHIEF - CZECH VISIT: Army Chief General Dhiraj Seth will be on a four day official visit to the Czech Republic beginning today. During the visit, General Seth will hold discussions with senior military leaders of the Czech Armed Forces, including First Deputy Chief of the General Staff and the Deputy Chief of Defence, Lieutenant General Petr Čepelka at General Staff Headquarters (GSHQ) in Prague. He will pay tribute to fallen soldiers during a wreath-laying ceremony at the GSHQ. He will call on senior officials of the Ministry of Defence. The Defence Ministry said that these engagements will focus on matters of mutual interest, including military cooperation, training, modernisation and emerging security challenges. As part of the programme, General Seth will also visit the Defence University in Brno and the NATO Joint Chemical, Biological, Radiological and Nuclear Defence Centre of Excellence. During these visits, he will gain insights into specialised training, operational capabilities and future readiness of the Czech Armed Forces.

NATIONAL PRESS DAY: Today is the National Press Day. The day reaffirms the vital role of a free, responsible, and ethical press in strengthening the Nation's democracy. The day marks the establishment of the Press Council of India, PCI which began its operation on this day in 1966. Established as an independent body, the PCI's primary role is to ensure that the press maintains high standards of journalism while remaining free from external influences. This year the theme of the National Press Day Celebration is "Journalism: Populist or Responsible. ***National Press Day serves as an important reminder of the vital role that the press plays in shaping the country's democracy. Since its establishment, the Press Council of India has worked tirelessly to uphold press freedom,maintain journalistic standards, and address challenges facing the media. From tackling issues like media ethics and press safety to adapting to the digital age, the Council continues to guide and support the media in its mission to inform, educate, and empower the public. National Press Day not only celebrates the achievements of the press but also reinforces the responsibility it carries in building a more informed and transparent society, ensuring that the future of journalism remains strong, free, and responsible.***

IMD WEATHER: The India Meteorological Department (IMD) has said that the depression over the southeast and adjoining southwest Bay of Bengal has moved nearly northwards. The IMD said the system is very likely to move north-northwestwards and intensify into a cyclonic storm over the central parts of the south and adjoining west-central Bay of Bengal tomorrow. It is further expected to intensify into a severe cyclonic storm over the west-central Bay of Bengal on Tuesday. Thereafter, the system is likely to intensify further and move northwestwards towards the Andhra Pradesh coast over the next two days. The Meteorological Department has also forecast heavy rainfall, thunderstorms accompanied by lightning and gusty winds over the Andaman and Nicobar Islands until tomorrow. It has also predicted dense fog at isolated places over Uttar Pradesh tomorrow.

ICC-TOURNAMENT SCHEDULE: The International Cricket Council (ICC) Board has approved the windows for major men's events until 2035, confirming that India will host the 2029 Champions Trophy and co-host the 2031 ODI World Cup with Bangladesh. The 2029 Champions Trophy will be held in India from 9th to 28th of October, while the 2031 ODI World Cup will take place from 9th October to 23rd of November, jointly hosted by India and Bangladesh.

KHELO INDIA-MANDAVIYA: Youth Affairs and Sports Minister Dr Mansukh Mandaviya and Telangana Chief Minister A. Revanth Reddy today unveiled the logo and mascot for the 8th edition of the Khelo India Youth Games. The Games will be held across six cities in Telangana from 11th to 22nd of next month. Addressing the gathering, Dr Mandaviya said, Prime Minister Narendra Modi has placed special emphasis on connecting the youth with sports and making sports an integral part of the country's development vision. He said various sporting events, including the Khelo India Youth Games, Khelo India Beach Games, Winter Games and Tribal Games, are being organised under the Khelo India initiative to encourage greater participation of young people in sports. Speaking on the occasion, Telangana Chief Minister A. Revanth Reddy said events such as the Khelo India Youth Games would help advance the Prime Minister's vision of a Nasha Mukt Yuva for Viksit Bharat by encouraging young people to stay away from substance abuse and other social challenges.

ICC-TOURNAMENT SCHEDULE

The International Cricket Council (ICC) Board has approved the windows for major men's events until 2035, confirming that India will host the 2029 Champions Trophy and co-host the 2031 ODI World Cup with Bangladesh. The 2029 Champions Trophy will be held in India from 9th to 28th of October, while the 2031 ODI World Cup will take place from 9th October to 23rd of November, jointly hosted by India and Bangladesh. The ICC also announced the dates for tournaments beyond 2031, although the host nations are yet to be confirmed.